APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 & ISO 27001:2005 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ సేవలపై లఘు చిత్రం విడుదల

## విద్యుత్ సేవలపై అందరికి అవగాహన: సీఎండీ అహ్మద్ నదీమ్

విశాఖపట్నం,జనవరి 25 : ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ విద్యుత్ వినియోగదారులకు అందిస్తున్న వివిధ రకాల సేవలపై లఘు చిత్రాన్ని రూపొందించి విడుదలచేసింది. 'విద్యుత్ సేవలు' పేరుతో రూపొందించిన లఘు చిత్రాన్ని సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్ బుధవారం కార్పొరేట్ కార్యాలయంలో విడుదలచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సేవలపై వినియోగదారులకు విస్తృతంగా అవగాహన కల్పించడానికి సంస్థ ప్రప్రథమంగా లఘు చిత్రాన్ని నిర్మించిందని ఆయన అన్నారు. సంస్థ అత్యాధునిక విద్యుత్ సౌకర్యాలను పెట్టిన వాటిని వినియోగించుకోవడంలో వినియోగదారులు కొంత వెనుకబడి ఉంటున్నారని అన్నారు. విడియో చిత్రాల ద్వారా రూపొందించిన ఈ డాక్యుమెంటరీ అన్ని వర్గాల వినియోగదారులకు ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించడం, ఆన్‌లైన్ స్పందన, సీజీఆర్ఎఫ్ వంటి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తుందని చెప్పారు. సెంట్రలైజ్డ్ విద్యుత్ కాల్ సెంటర్ నెంబరు వినియోగించుకోవడం తదితర సేవలపై డాక్యుమెంటరీ వినియోగదారులకు అవగాహన కల్పిస్తుందని ఆయన అన్నారు. ఏపీఈపీడీసీఎల్ వెబ్‌సైట్,కాల్ సెంటర్లు పలు దేశ విదేశాల్లోని విద్యుత్ రంగాల నిపుణుల పేరు ప్రఖ్యాతలు పొందుతున్నాయని అన్నారు.

ఆన్‌లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపునకు వినియోగదారుల్లో సరైన అవగాహన లేక వినియోగదారులు బిల్లులు చెల్లించలేక పోతున్నారని అన్నారు. ఈ లఘు చిత్రం ద్వారా వినియోగదారులు ఎలా తమ కనెక్షన్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడం,బిల్లుల చెల్లించడం తదితర అంశాలను విపులంగా తెలుసుకోగలరని అన్నారు. లఘు చిత్రం ప్రదర్శనతో వినియోగదారుల సేవలు మరింత మందికి అందుబాటులోకి వెలతాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వి.సూర్యనారాయణ, హెచ్.వై.దొర, పి.హరిప్రసాద్, సీజీఎంలు వి.కృష్ణ, పి.ఎస్.కుమార్, మెహర్ కుమార్,ఓ సింహాంద్రి, ఎన్.ప్రసాద్, డాక్యుమెంటరీ రూపొందించిన డ్రీమ్స్ స్టూడియో అధిపతి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటోలను ఈమెయిల్ చేయడం జరిగింది.

To
All the Bureau Chiefs/Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam/Rajahmundry/Eluru/
Vizianagaram/Sikakulam

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:25-1-12